ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.05.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లో గుల్జార్ హౌస్ వద్ద ఒక నివాస సముదాయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో, కనీసం ఎనిమిది మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

2. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఈరోజు ప్రయోగించిన భూ పరిశీలన ఉపగ్రహం, EOS-09 కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా విజయవంతం కాలేదు.

3. ఉగ్రవాదంపై భారతదేశ సమిష్టి సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ ఆపరేషన్ సిందూర్ పే వివరించడానికి ఏడు అఖిలపక్షాల ప్రతినిధులు బృందం త్వరలో పలు దేశాలు పర్యటించ నున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు ప్రకటించారు.

**4.** IPL క్రికెట్ లో ఈ మధ్యాహ్నం జైపూర్ లో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడతాయి. కాగా, మరో మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్ జట్టు, గుజరాత్ టైటాన్స్ జట్టుతో ఈ సాయంత్రం తలపడుతుంది.

-------------------

**గుల్జార్ హౌస్ ప్రమాదం:**

హైదరాబాద్ లోని గుల్జార్ హౌస్ వద్ద ఒక నివాస సముదాయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో కనీసం ఎనిమిది మంది మరణించారు. పలువురు గాయాపడ్డారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక అధికారులు తెలియజేశారు. మరణించిన వారిలో ఐదుగురు మహిళలు, రెండేళ్ళ బాలుడు, ఏడేళ్ళ బాలిక ఉన్నారు. ప్రమాద సమాచారం అందుతూనే, 11 ఫైర్ ఇంజన్లు పని చేశాయి. 16 మందిని సహాయ సిబ్బంది రక్షించినట్లు పోలీసులు చెప్పారు. కాగా, ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాయపడ్డవారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ఇన్ ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. కాగా ప్రమాద కారణాలపై పోలేసులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడ్డవారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా సంఘటన స్థలానికి చేరుకుని మృతుల కుటుంబాలను అన్ని విధాన ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**MSL**

----------------------

**PM- EX-GRATIA**

కాగా, హైదరాబాద్ లో జరిగిన అగ్నిప్రమాద దుర్ఘటనపై ప్రధానమంత్రి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల దగ్గరి బంధువులకు రెండు లక్షల

రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ప్రధానమంత్రి సహాయనిధి నుంచి నష్ట పరిహారాన్ని ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజిక మాద్యమ పోస్టులో ఆకాంక్షించారు.

**NSD**

--------------------------

**NEW ISRO**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుండి ఉపగ్రహ వాహక నౌక (PSLV-C61) ద్వారా భూ పరిశీలన ఉపగ్రహం, EOS-09 ను ప్రయోగించింది. అయితే, మూడవ దశలో కొన్ని సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నందున EOS-09 మిషన్‌ను విజయవంతం కాలేదు. ప్రయోగం జరిగిన వెంటనే, ఇస్రో చీఫ్ డాక్టర్ వి నారాయణన్ మాట్లాడుతూ, రెండవ దశ వరకు పనితీరు సాధారణంగానే ఉందని, కానీ 3వ దశలో గుర్తించిన సాంకేతిక సమస్యల కారణంగా, మిషన్‌ను పూర్తి చేయలేకపోయామని తెలిపారు.

**-------- బైట్ ఇస్రో ఛైర్మన్ ----------**

**NSD**

---------------------------

**RIJIJU - ALL PARTY DELEGATIONS**

ఉగ్రవాదంపై భారతదేశ సమిష్టి సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ ఆపరేషన్ సిందూర్ కింద ఏడు అఖిలపక్షాల ప్రతినిధులు త్వరలో కీలక దేశాలతో చర్చల

జరుపుతారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు ప్రకటించారు. ఈ ఐక్య ఫ్రంట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ప్రతినిధుల జాబితాను రిజీజు ఒక సామాజిక మాధ్యమ పోస్టులో తెలియజేశారు. బిజెపి ఎంపి బైజయంత్ పాండా నేతృత్వంలోని మొదటి బృందం – సౌదీ అరేబియా, బహరెన్, కువైట్, అల్జీరియా దేశాలను సందర్శిస్తుంది. ఈ బృందంలో బిజెపి ఎంపి నిశికాంత్ దూబే, MIM ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఉన్నారు. బిజెపి ఎంపి రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని రెండవ బృందం - బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, EU, ఇటలీ, డెన్మార్క్ లను సందర్శిస్తుంది. జేడియూ ఎంపి సంజయ్ కుమార్ ఝా మూడవ బృందం - ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ లను సందర్శిస్తుంది. ఈ బృందంలో తృణమూలల్ కాంగ్రెస్ కు చెందిన యూసుఫ్ పఠాన్, సిపిఐఎం కు చెందిన జాన్ బ్రిటాస్ ఉన్నారు. శివసేన ఎంపి శ్రీకాంత్ ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని నాల్గవ బృందం – యూఏఈ, లైబీరియా, కాంగో, సియెర్రాలియోన్లను సందర్శిస్తుంది. ఈ ప్రతినిధి బృందంలో బిజెపికి చెందిన బన్సోరి స్వరాజ్, బిజెడికి చెందిన సస్మిత్ పాత్రా ఉన్నారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ నేతృత్వంలోని ఐదవ బృందం – అమెరికా, పనామా, గయానా, బ్రెజిల్, కొలంబియాలను సందర్శిస్తుంది. డిఎంకె ఎంపి - కనిమొళి కరుణానిధి నేతృతం లోని ఆరవ బృందం, స్పెయిన్, గ్రీస్, స్లోవేనియా, లాట్వియా, రష్యా లను సందర్శిస్తుంది. ఎన్సీపి (ఎస్ సి పి) ఎంపి సుప్రియా సూలే నేతృత్వంలోని ఏడవ బృందం – ఈజిప్టు, ఖతార్, ఇథియోపియా, దక్షిణాఫ్రికాలను సందర్శిస్తుంది. ఈ ప్రతినిధి బృందంలో బిజెపికి చెందిన రాజీవ్ ప్రతాప్ రూడీ, అనురాగ్ సింగ్ ఠాకూర్, కాంగ్రెస్ ఎంపి మనీశ్ తివారి ఉన్నారు.

**NSD**

---------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**PREZ PM - DHANKHAR**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక సామాజిక మాధ్యమం పోస్ట్ లో ఆయనకు మంచి ఆరోగ్యం, దేశ సేవలో బహుకాలం ఉండాలని ఆకాంక్షించారు. ప్రముఖ న్యాయవాదిగా తన సంవత్సరాల అనుభవాన్ని ప్రతిబింబిస్తూ, రాజ్యాంగంపై అపారమైన జ్ఞానం  ధన్ఖర్కు ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక సామాజిక మాధ్యమం పోస్ట్లో పేర్కొన్నారు. రాజ్యసభ పనితీరును మెరుగుపరచడానికి ఉపరాష్ట్రపతి  రాజ్య సభాధ్యక్షుడుగా ప్రశంసనీయమైన పాత్రను నిర్వహించారని చేశారని ప్రధానమంత్రి అన్నారు. సమాజానికి సేవ చేయడం పట్ల ధన్ఖర్ కు ఉన్న ఆసక్తి కూడా అపారమైనదని మోదీ అన్నారు. ఉప రాష్ట్రపతి ధన్ఖర్ దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా మాజీ ప్రధానమంత్రి దేవే గౌడ పుట్టినరోజు సందర్భంగా ప్రధఆనమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయనకు దీర్ఘకాల ఆరోగ్యం కలగాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

**NSD**

---------------------

**DAY. IPL - CRICKET**

IPL క్రికెట్ లో ఈ మధ్యాహ్నం జైపూర్ లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. 15 పాయింట్లతో పంజాబ్ కింగ్స్ జట్టు 3వ స్థానంలో కొనసాగుతుండగా, రాజస్థాన్ ఇప్పటికే ప్లే ఆఫ్ నుంచి నిష్క్రమించింది.

కాగా, ఈ సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్ జట్లు తలపడనున్నాయి. గుజరాత్ టైటాన్స్ జట్టు విజయం సాధిస్తే ప్లే ఆఫ్ లో స్థానం దక్కుతుంది.

**NSD**

--------------------------

**One Nation - One Election:**

రాజకీయ సుస్థిరత కోసం, అభివృద్ధి కోసం ఒకే దేశం-ఒకే ఎన్నికల విధానం దేశంలో అమలులోకి రావాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. హైదరాబాద్ లో ఏర్పాటైన వన్ నేషన్ - ఒన్ ఎలక్షన్ అవగాహనా కార్యక్రమంలో కేంద్ర మంత్రి వర్చ్యువల్ గా ప్రసంగించారు. ఒకే సారి దేశ వ్యాప్తంగా ఎన్నికలు జరిపించే విధానాన్ని అమలులోకి తెచ్చేందుకు అవసరం అయిన రాజ్యాంగ సవరణ జరగాలని అభిప్రయపడ్డారు. ఇందుకోసం దేశ వ్యాప్తంగా మేధావులు ఆలోచించి కార్యాచరణకు పూనుకోవాలనీ అన్నారు. దేశంలో ప్రతి రోజు ఎక్కడో అక్కడ ఎన్నికలు జరగటం వల్ల ఎన్నికయిన నాయకులు ఎన్నికల

తయారీలో నిమగ్నం అయి ఉంటారని అన్నారు. అధికారులు ఎన్నికల ఎర్పాట్లలో ఉండటంతో దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయనీ, వ్యాపారాలు నీరసపడతాయనీ మంత్రి పేర్కొన్నారు. అధికారులు ఉపాధ్యాయులూ, అంగన్ వాడీ కార్యకర్తలూ సహా అధికార యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లలో ఉందటం వల్ల అన్నీ రంగాల్లో పనులు నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి, BJP జాతీయ కార్యదర్శి సునీల్ బన్సాల్, పాల్గొన్నారు. పలు రంగాలకు  చెందిన ప్రముఖులు, మేధావులూ హాజరయ్యారు.

**MSL**

-------------------------------

**IMD – WEATHER**

అస్సాం, మేఘాలయ దక్షిణ అంతర్ కర్ణాటక రాష్ట్రాల్లో ఈరోజు తీవ్రమైన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అదే సమయంలో త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక లోని కోస్తా ప్రాంతాలు, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, తెలంగాణ, దక్షిణ మద్య మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. గుజరాత్, మరత్వాడ, కొంకణ్, గోవా, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఒ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. అదే సమయంలో జమ్మూ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర మధ్యప్రదేశ్ లో వేడి గాలుల పరిస్థితి నెలకొంటుందని పేర్కొంది. తూర్పు మధ్యప్రదేశ్ లో రాత్రిపూట వేడిగా ఉటుందని తెలిపింది.

**NSD**

--------------------------

**ASI - MUSEUM DAY**

అంతర్జాతీయ వస్తు ప్రదర్శనశాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని భారత పురావస్తు శాఖ స్మారక చిహ్నాలు మ్యూజియంలకు నేడు ప్రవేశం ఉచితం అని భారత పురావస్తు సర్వే (ASI) ప్రకటించింది. విస్తృత ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ASI తన 52 సైట్ మ్యూజియంలు అన్ని టిక్కెట్లు ఉన్న స్మారక చిహ్నాలను ఉచితంగా ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ధృవీకరించింది.

**NSD**

--------------------------

**TRUMP - RUSSIA UKRAINE**

రష్యా, ఉక్రెయిన్ల మధ్య కాల్పుల విరమణ ప్రతిపాదనను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్స్కీ తో రేపు విడివిడిగా మాట్లాడతానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఒక సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు. ఈ చర్చలు ప్రతివారం 5 వేల మంది రష్యన్, ఉక్రెయిన్ సైనికులను బలి తీసుకుంటున్న రక్తపాతాన్ని అంతమొందించే లక్ష్యంతో సాగుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వాణిజ్య సంబంధమైన విషయాలను కూడా చర్చించనున్నట్లు ఆయన ప్రకటించారు. అంతకుముందు, రష్యన్, ఉక్రెయిన్ ప్రతినిధి బృందాలు తుర్కియే లోని ఇస్తాంబుల్ లో మొన్న సమావేశమైనప్పుడు మరోసారి సమావేశం అవ్వాలని ఇరు వర్గాలు అంగీకరించాయి. రెండు గంటల పాటు కొనసాగిన ఆ

సమావేశంలో ఇరు దేశాలకు చెందిన వెయ్యి మంది బందీల చొప్పున మార్పిడి చేసుకోవాలని ఒక అంగీకారానికి వచ్చాయి.

**NSD**

---------------------------

**MISS- WORLD CONTESTANTS SPORTS**

మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఛాలెంజ్‌లో మిస్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా స్వర్ణం సాధించారు. 1999 తర్వాత ఎస్టోనియా నుండి ఈ పోటీలో తదుపరి రౌండ్‌కు ఆ దేశాన్ని చెందిన పోటీదారు ఒకరు చేరుకోవడం ఇదే మొదటిసారి. ఈ క్రీడా కార్యక్రమం నిన్న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగింది. దీనితో, ఎలిస్ రాండ్మా యూరప్ లోని టాప్ 10 క్వార్టర్-ఫైనలిస్టులలో స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ పోటీలో బ్యాడ్మింటన్ నాకౌట్‌లు, షాట్‌పుట్, చెస్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్ పెనాల్టీ షూటౌట్‌లు, షటిల్ పరుగులు, స్ప్రింట్‌లతో పాటు జుంబా సెషన్‌లతో సహా అనేక అథ్లెటిక్ సవాళ్లు ఉన్నాయి. ఈ ఛాలెంజ్ పోటీదారుల మధ్య స్నేహం ఉత్సాహభరితమైన పోటీ రెండింటినీ పెంపొందించడానికి రూపొందించడం జరింగిందని నిర్వాహకులు తెలిపారు.

**NSD**

----------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**FUR REV. ISRO**

The PSLV- C61 rocket which took off at 5:59 hrs this morning with the Earth Observation Satellite, EOS-09, from Sriharikota in Andhra Pradesh encountered a technical problem during the third stage of its launch. The Chairman, ISRO, Dr V Narayanan said that the reasons for the technical problem will be analysed.

**[BYTE of Dr V Narayanan, Chairman, ISRO]**

**<><><> Sri Sai Vempati /Vijayawada/MAIL/0652 HRS**

**SHUKLA MP-II 18.05.2025**

**IPL-CRICKET**

In the IPL cricket, defending champions Kolkata Knight Riders (KKR) were eliminated from IPL 2025 as their match against hosts Royal Challengers Bengaluru (RCB) was abandoned without a toss due to heavy rain at the M. Chinnaswamy Stadium last evening.

The washout saw RCB move to the top of the points table with 17 points from 12 matches, ahead of Gujarat Titans 16 points from 11 and Punjab Kings 15 from 11, though both teams still have a game in hand.

KKR, with 12 points from 13 matches, are now out of playoff contention, and their final league fixture against Sunrisers Hyderabad (SRH) will be a mere formality.

In today's fixtures, Rajasthan Royals will take on Punjab Kings at 3:30 PM at the Sawai Mansingh Stadium, Jaipur, while hosts Delhi Capitals will face Gujarat Titans at 7:30 PM IST at the Arun Jaitley Stadium, Delhi.

**PREZ PM - DHANKHAR**

The President and the Prime Minister have greeted Vice President Jagdeep Dhankhar on his birthday. In a social media post, President Droupadi Murmu wished him good health and very many years in the service of the nation. Prime Minister Narendra Modi in a social media post said, Mr Dhankhar is blessed with tremendous knowledge of the Constitution, reflecting from his years of work as a leading lawyer. He said, the Vice President and the Chairman of the Upper House has made commendable efforts to boost the productivity of the Rajya Sabha. The Prime Minister said, his interest towards serving society is also immense. He wished Mr Dhankhar for a long and healthy life.

**ASI - MUSEUM DAY**

Archaeological Survey of India (ASI) has announced that entry to all ASI monuments and museums across the country will be free today on the occasion of International Museum Day. Union Ministry of Culture has confirmed that the ASI is opening its 52 site museums and all ticketed monuments to the public without charge, aiming to encourage broader public participation. ASI sites across India house some of the country's most valuable archaeological treasures, ranging from prehistoric tools and sculptures to medieval inscriptions and more. This initiative offers a unique opportunity to explore these priceless collections, many of which are vital to understanding India's rich cultural and historical legacy. International Museum Day, observed annually, underscores the importance of museums in preserving cultural heritage, promoting education, and fostering dialogue between communities and generations. The Ministry emphasized that this initiative is designed to increase public engagement with India's cultural heritage, offering a meaningful chance for people to reconnect with the nation's history and legacy.

**MISS- WORLD CONTESTANTS SPORTS**

Miss Estonia Eliise Randmaa has bagged gold in the Miss World Sports challenge. This marks her country's first advance to the next round of the pageant since 1999. The sports event was held at Gachibowli Stadium in Hyderabad yesterday. With this, Eliise Randmaa secured her a spot among Europe's top 10 quarter-finalists. The competition featured a series of athletic challenges, including badminton knockouts, shot put, chess, basketball, football penalty shootouts, shuttle runs, and sprints, along with Zumba sessions. The organisers informed that the challenge was designed to foster both camaraderie and spirited competition, the challenge tested the delegates on multiple fronts, physical fitness, overall health, athletic ability, and a resilient, positive mindset.

The silver medal went to Miss World Martinique, Aurélie Joachim, whose performance stood out among her peers. Miss World Canada, Emma Morrison, clinched the bronze, impressing the judges with her command in the badminton tournament. The Sports Challenge, one of the key fast-track events at Miss World 2025, featured 108 contestants from across the globe, grouped into four regional teams: Americas and Caribbean, Africa, Europe, and Asia and Oceania. The title of Miss World Sports or

Sportswoman is awarded to the top performer in this event. As a fast-track competition, it grants the winner direct entry into the Top 40 quarter-finals, significantly advancing the contestant in the race for the Miss World crown.

**VISHNU DP-I**
**18.05.2025**
**DAY. RIJIJU - ALL PARTY DELEGATIONS**

Parliamentary Affairs Minister Kiren Rijiju has announced that seven All-Party delegations will soon engage with key nations under Operation Sindoor, reflecting India's collective resolve against terrorism. In a social media post, Mr. Rijiju shared the list of MPs and delegations representing this united front.

The first group, led by BJP MP Baijayant Panda, will visit Saudi Arabia, Bahrain, Kuwait, and Algeria. **This delegation will include Veteran leader Ghulam Nabi Azad, BJP MP Nishikant Dubey and AIMIM MP Asaduddin Owaisi.**

The second group, led by BJP MP Ravi Shankar Prasad, will visit the UK, France, Germany, the EU, Italy, and Denmark. **Congress MP Dr Amar Singh, Shiv Sena (UBT) MP Priyanka Chaturvedi and former Union Minister M J Akbar are part of the delegation.**

The third group, led by JDU MP Sanjay Kumar Jha, will visit Indonesia, Malaysia, South Korea, Japan, and Singapore. **This delegation will include Yusuf Pathan of Trinamool Congress, John Brittas of CPI(M) and Congress leader Salman Khurshid.**

The fourth group, led by Shiv Sena MP Shrikant Eknath Shinde, will visit the UAE, Liberia, Congo, and Sierra Leone. **The delegation will also include BJP's Bansuri Swaraj, BJD's Sasmit Patra, IUML MP E T Mohammed Basheer and former Union Minister S S Ahluwalia.**

The fifth delegation, led by Congress MP Shashi Tharoor, will visit the US, Panama, Guyana, Brazil, and Colombia. **JMM MP Sarfaraz Ahmad, LJP MP Shambhavi, TDP MP GM Harish Balayogi and Shiv Sena MP Murli Deora are part of the delegation.**

The sixth delegation, led by DMK MP Kanimozhi Karunanidhi, will visit Spain, Greece, Slovenia, Latvia, and Russia. **It includes National Conference MP Mian Altaf Ahmed, Samajawadi party MP Rajeev Rai and RJD MP Prem Chand Gupta.**

The seventh group, led by NCP (SCP) MP Supriya Sule, will visit Egypt, Qatar, Ethiopia, and South Africa. **This delegation will also include BJP's Rajiv Pratap Rudy and Anurag Singh Thakur, former Union Minister V Muraleedharan as well as Congress MP Manish Tewari.**

**<><><> ANUPAM/SUPARNA/1155 HRS**

**SHUKLA MP-I 18.05.2025**

**IMD - WEATHER**

India Meterological Department IMD has forecast for very heavy rainfall in Assam, Meghalaya and South Interior Karnataka today. It said, heavy rainfall is expected Tripura, Arunachal Pradesh, Coastal Karnataka, Kerala, Tamilnadu, Puducherry, Telangana, south Madhya Maharashtra, West Bengal, Sikkim and Bihar today. Isolated to scattered light and moderate rainfall accompanied with thunderstorm, lightning and gusty winds likely over Marathawada, Gujarat, Konkan and Goa.

Heat wave conditions expected in Jammu, Uttar Pradesh, Rajasthan and northern Madhya Pradesh. IMD has forecast warm night conditions in Eastern Madhya Pradesh today.

**<><>ANUPAM/0745**

**VISHNU DP-1 18/05/2025**

**PM- EX-GRATIA**

Prime Minister Narendra Modi has expressed grief over the loss of lives due to a fire tragedy in Hyderabad, Telangana. In a social media post, the Prime Minister has said that an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund would be given to the next of kin of each deceased while injured would be given 50 thousand rupees. He also wished the injured recover soon.

**<><><> Anand/1152 HRS**